# విహారయాత్రలకు రైల్వే టూరిజం ప్రత్యేక ప్యాకేజీ

» ఐఆర్‌సీటీసీ జాయింట్ జనరల్ మేనేజర్ ఎన్ సంజీవయ్య

**కరీంనగర్ రూరల్, జనవరి 11:** విహార యాత్రల వెళ్లే ప్రయాణికులకు రైల్వే టూరిజం ప్రత్యేక ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చిందని ఇండియన్ రైల్వే క్యా టర్నింగ్ టూరిజం కార్పొరేషన్ సికింద్రాబాద్ జాయింట్ జనరల్ మేనేజర్ ఎన్ సంజీవయ్య తెలిపారు. శుక్రవారం మండలంలోని తీగలగుట్టపల్లి గ్రామంలో ఉన్న కరీంనగర్ రైల్వే స్టేషన్లలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి విహార యాత్రలు ప్యాకేజీ వివరాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో దేశ విదేశాలలో విహార యాత్రలకు రైల్వే, విమాన ప్రమాణంతో పాటు వసతులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దేశంలోని పలు పుణ్యక్షేత్రాలతో పాటు టూరిస్టు ప్రాంతాలకు తీసుకెళ్తున్నామన్నారు. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రత్యేక ప్యాకేజీ 6,002 రూపాయలు ఉందని ఈయాత్ర కరీంనగర్ నుంచి ప్రతి గురువారం ఉంటుందన్నారు. యాత్రలో భాగంగా కాణిపాకం, శ్రీనివాసమంగాపురం, శ్రీకాళహస్తి, తిరుచునూర్, తిరుమల, తిరుపతి పుణ్యక్షేత్రాలకు తీసుకెళ్తామని, ఈ యాత్రం నాలుగు రోజులు సాగుతుందన్నారు.



విహారయాత్ర ప్యాకేజీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంజీవయ్య

## విమాన ప్రయాణం

ఇదే యాత్ర హైదరాబాద్ విమానశ్రయం నుంచి విమాన ప్రయాణంతో కలిసి 10 వేల 700 ఉంటుందని తెలిపారు. హైదరాబాద్ నుంచి కేరళలోని టూరిస్టు ప్రత్యేక ప్రాంతాలైన కోచ్చిన్, మున్నార్, థకిడి, కుమర్ కోమ్ వంటి నాలుగు ప్రదేశాలకు ఫిబ్రవరి 21 నుంచి విమాన ప్రయాణంతో కూడిన యాత్ర ప్రారంభం అవుతుందని ఈ యాత్రకు వచ్చే ప్రయాణికులకు ఒక్కొక్కరికి 25,418 రూపాయలు కాగా యాత్ర మొత్తం 6 రోజులు సాగుతుందన్నారు.

## విదేశీ యాత్రలు..

విదేశీ యాత్రలు రెండు ఉన్నాయని ఒక్కటి హైదరాబాద్ నుంచి థాయిల్యాండ్, రెండో యాత్ర శ్రీలంక ఉంటుందన్నారు. థాయిల్యాండ్ యాత్రలో బ్యాంక్‌కాక్ పట్టణానికి తీసుకవెళ్తామన్నారు. యాత్ర ఒక్కరికి 45,214 రూపాయలుండగా మొత్తం ఐదు రోజులు యాత్ర సాగుతుందని, ఫిబ్రవరి 15న యాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు.

## శ్రీలంక యాత్రలో..

శ్రీలంక యాత్రలో కోలంబతో పాటు రామాయణ యాత్ర, శంకరీదేవిశక్తి పీఠం తీసు కెళ్తామన్నారు. యాత్ర ఐదురోజులు సాగగా ఒక్కొక్క ప్ర యాణికుడికి 48,468 రూపాయలు ఉంటుందని మార్చి 23న యాత్ర హైదరాబాద్ నుంచి ప్రారంభంఅవుతుందని వివరించారు. ఆసక్తి గల యాత్రికులు టికెట్ల బుకింగ్ కోసం 040-27702407, 9701360701, ఫోన్ సౌకర్యం ఉందని మరిన్ని వివరాలకు www.irctctourism.comను సంప్రదించి విహర యాత్ర వివరాలను తెలుసుకోవచ్చన్నారు. ప్రయాణికులు విహార యా త్ర ప్యాకేజీలను సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులను కోరారు. అనంతరం రైల్వే టూరిజం యాత్ర ప్యాకేజీ వివరాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ చాంద్‌పాషా, సిబ్బంది పవన్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

# టూరిజం ప్యాకేజీలు వినియోగించుకోవాలి

## కేంద్ర టూరిజం శాఖ జాయింట్ జీఎం సంజీవయ్య

**కొత్తపల్లి(కరీంనగర్):** ఇండియన్ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ)ఆధ్వర్యంలో..పర్యాటకుల సౌకర్యార్థం తక్కువ ధరలకు రూపొందించిన ప్యాకేజీలను వినియోగించుకోవాలని, కేంద్ర టూరిజం శాఖ జాయింట్ జనరల్ మేనేజర్ ఎస్.సంజీవయ్య కోరారు. కరీంనగర్ రైల్వేస్టేషన్‌లో శుక్రవారం టూరిజం ప్యాకేజీ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. శ్రీవేంకటేశ్వరస్వామి శీఘ్ర దర్శనంతో పాటు కాణిపాకం, శ్రీనివాస మంగాపురం, తిరుచానూర్, శ్రీకాళహస్తి ఆలయాల దర్శనం, మూడురాత్రులు, నాలుగు రోజుల కరీంనగర్–తిరుపతి ప్యాకేజీ అమలు చేస్తున్నటు తెలిపారు. ఈ ప్యాకేజీ కింద ఒక్కొక్కరికి రూ.6,002 నిర్దేశించినట్లు చెప్పారు. ఇందులో దర్శనం, 3స్టార్ హోటల్‌లో బస, భోజనం, ప్రయాణం, గైడ్, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. త్రీటైర్ ఏసీ స్లీపర్ 6 సీట్లు, స్లీపర్ క్లాస్ 12 సీట్లు ఈ ప్యాకేజీ కింద కేటాయించబడ్డాయన్నారు. ప్రతి గురువారం కరీంనగర్ నుంచి రైలు బయలుదేరుతోందన్నారు. ఇతర మార్గాల ద్వారా తిరుపతి చేరుకున్న పర్యాటకులకు కూడా దర్శనం, హోటల్, గైడ్, తదితర సదుపాయాలు కల్పించేందుకు మరిన్ని ప్యాకేజీలు అమలు చేస్తున్నట్లు వివరించారు. తక్కువ ధరలో రూ.10,700లతో తిరుపతి విమాన ప్యాకేజీ అందుబాటులోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. ఒక రాత్రి, రెండురోజుల పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుంచి రేణిగుంట, అక్కడి నుంచి హైదరాబాద్ వరకు విమాన ప్రయాణం, బస, భోజనం ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఐదు రాత్రులు, ఆరు రోజులతో కేరళ టూర్ ప్యాకేజీ కింద హైదరాబాద్ నుంచి కొచ్చికి విమాన ప్యాకేజీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. కొచ్చిన్, మున్నార్, టెక్కడి(బోటింగ్), కుమార్కం (ఒకరాత్రి హౌస్‌బోట్‌లో బస)లోని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ఫిబ్రవరి 21న బయలుదేరి 26న కొచ్చి నుంచి హైదరాబాద్‌కు ప్యాకేజీ కింద ఒక్కరికి రూ.25,428 చార్జీ అమలు చేస్తున్నట్లు చెప్పారు. వీటితో పాటు థాయిలాండ్, శ్రీలంక విదేశీ ప్యాకేజీలను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు. హైదరాబాద్ నుంచి బ్యాంకాక్‌కు ఫిబ్రవరి 15న బయలుదేరి..నాలుగు రాత్రులు, ఐదు రోజుల థాయిలాండ్ టూర్‌కు ఒక్కరికి రూ.45,214 చార్జీ వసూలు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా రామాయణయాత్ర పేరిట శాంకరీదేవి శక్తిపీఠం ప్యాకేజీకి హైదరాబాద్ నుంచి కొలొంబోకు మార్చి 22న బయలుదేరి 26న హైదరాబాద్‌కు రావడం జరుగుతుందన్నారు. ఈ ప్యాకేజీ కింద ఒక్కరికి విమానచార్జీ రూ.47,540 చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పర్యాటకశాఖ అమలు చేస్తున్న టూరిజం ప్యాకేజీలు తెలియక అనేక మంది ఎక్కువ మొత్తంలో డబ్బులు చెల్లిస్తున్నారని.. ఇకపై ఐఆర్ సీటీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కరీంనగర్ స్టేషన్ మాస్టర్ చాంద్‌పాషా, ఎగ్జిక్యూటీవ్ పవన్, శ్రీగిరి ట్రావెల్స్ ప్రతినిధి ఎ.రమేశ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.




**టూరిజం ప్యాకేజీల కరపత్రం విడుదల చేస్తున్న సంజీవయ్య, స్టేషన్ మేనేజర్ చాంద్‌పాషా**

సాక్షి Sat, 12 January 2019
https://epaper.sakshi.com/c/35724388

# కరీంనగర్-తిరుపతి రైల్ టూర్ ప్యాకేజీ

**తెలంగాణచౌక్, న్యూస్‌టుడే :** ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రత్యేక రైల్ టూర్ ప్యాకేజీ అమలు చేస్తున్నట్లు ఐఆర్‌సీటీసీ జనరల్ మేనేజర్ యన్.సంజీవయ్య తెలిపారు. శుక్రవారం కరీంనగర్‌లో రైల్వేస్టేషన్‌లో ప్యాకేజీకి సంబంధించి కరపత్రంను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కరీంనగర్ నుంచి వారానికి రెండు సార్లు నడిచే రైలులో (రైలు నంబరు 12762) ఏసీ త్రీటైర్‌లో పది బెర్తులు, స్లీపరులో 12 బెర్తులు ఉన్నాయని చెప్పారు. 3 రాత్రులు, 4 పగళ్లు సాగే ఈ యాత్రలో తిరుపతి, శ్రీకాళహస్తి, కాణిపాకం, తిరుమలలో పుణ్యక్షేత్రాలు చూపించడంతో పాటు తిరుపతిలో శ్రీనివాస మంగాపురం, తిరుచానూర్ పద్మావతి అమ్మవారి దర్శనం చేయిస్తామని పేర్కొన్నారు.

# అందుబాటులో ఐఆర్‌సీటీసీ ప్యాకేజీలు

- హైదరాబాద్ నుంచి తిరుపతికి రూ. 10,800 (ఒక్కొక్కరికి)
- ప్రతి శుక్రవారం విమాన ప్రయాణం
- ఏసీ రూం వసతి, భోజనం, ఇతర ఖర్చులు రైల్వే శాఖవే..
- సద్వినియోగం చేసుకోవాలి..
- ఐఆర్‌సీటీసీ జేజీఎం సంజీవయ్య



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రైల్వే అధికారులు

**కొత్తపల్లి:** ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో ఇక నుంచి ప్రత్యేక టూర్ ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయని విహార యాత్రలకు వెళ్లే ప్రయాణికులు వినియోగించుకోవాలని జాయింట్ జీఎం సంజీవయ్య సూచించారు. నగర శివారులోని తీగలగుట్టపల్లి రైల్వేస్టేషన్‌లో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దక్షిణ మధ్య రైల్వే ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని అనేక రకాల ప్యాకేజీలు అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. తిరుపతి, కొచ్చిన్, హిమాలయా లాంటి టూర్లతో పాటు రెండు రాష్ట్రాలు కలిసి పర్యటించేందుకు వీలుగా ప్యాకేజీలు అందుబాటులో ఉంటాయని అన్నారు. రైల్వేతో పాటు విమాన ప్యాకేజీలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే ఈ ఏడాది కొత్తగా ఇంటర్నేషనల్ టూర్ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. హైదరాబాద్ నుంచి తాయిలాండ్, బాంకాక్ దేశాల కు ప్రత్యేక ప్యాకేజీలు రూపొందించామని అన్నారు. ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో క్లుప్తంగా వివరించామని తెలిపారు. హైదరాబాద్ నుంచి తిరుపతికి ఒక్కొక్కరికి రూ.10వేల800లతో ప్రతి శుక్రవారం విమానప్రయాణం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతి టూర్ ప్యాకేజీలో ఏసీ రూంలో వసతి, భోజనం, రోడ్ ట్రాన్స్‌పోర్టేషన్‌తో పాటు చుట్టు పక్కల ప్రాంతాలకు సంబంధించిన ముఖ్యమైన స్థలాలు, గుడులల్లో దర్శనాలు, ఎంట్రీ ఫీజులు తదితర అన్నింటిని రైల్వే శాఖనే భరిస్తుందన్నారు. కాగా ఇందుకు సంబంధించి రూపొందించిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు పవన్, స్టేషన్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.